క్లుప్తంగా

శ్రీసాయిబాబా ఆలయాల్లో పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని శ్రీసాయి బాబా ఆలయాల్లో బాబాకి గురువారం అర్చకులు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా పూజలు చేశారు. సాయి గీతాలను ఆలపించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు విరివిగా నాటాలి

మధిర: ఖాళీ స్థలాల్లో మొక్కలను విరివిగా నాటాలని రిటైర్డ్ ఉద్యోగి, పాస్టర్ బాబురావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సామాజిక సేవకులు హెల్త్ సూపర్‌వైజర్ లంకా కొండయ్య ఆధ్వర్యంలో గురువారం మధిర కుంట బీడు ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో నాటిన మొక్కలను బాధ్యతగా పెంచాలని సూచించారు. కార్యక్రమంలో పాస్టర్లు రాజు, జీవరత్నం, దయాకర్, జాషువా, జేసుదాసు, బాలరాజు, నతానేలు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినులకు బంగారు పతకాలు



అభినయశ్రీ ఇందు

ముదిగొండ: గోవాలో జరిగిన 18వ నేషనల్ యూత్ గేమ్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో న్యూలక్ష్మీపురం కేజీబీవీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇందు, అభినయశ్రీ జాతీయస్థాయిలో కరాటే, వాలీబాల్ పోటీల్లో బంగారు పతకాలు సాధించారని కేజీబీవీ ప్రత్యేకాధికారిణి ఇందిర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభినయశ్రీ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకంతో పాటు బ్లాక్‌బెల్ట్ సాధించింది. ఇందు వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. బంగారుపతకాలు సాధించిన విద్యార్థినులను పీఈటీ నిర్మల, స్పెషల్ ఆఫీసర్ ఇందిర, ఉపాధ్యాయినులు అభినందించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కారేపల్లి: పంచాయతీల్లో పనిచేస్తున్న జీపీ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని జీపీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షుడు ఎస్‌కే హుస్సేన్ అన్నారు. గురువారం కారేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ వర్కర్లు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీపీ వర్కర్లపై ప్రభుత్వం సవితితల్లి ప్రేమ కనబర్చుతుందని, గత 7నెలలుగా వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తూ.. జీపీ వర్కర్ల కుటుంబాలు పస్తులుండేలా వ్యవహించటం సరికాదన్నారు. ఈ నెల 26న చలో హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జీపీ వర్కర్లు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జీపీ వర్కర్లు ఎస్.నాగేశ్వరరావు, కొమరయ్య, తిరపయ్య, గౌతమ్, అశోక్, సుల్తానా, మంగ, వెంకటేష్, రాజేష్, పద్మ, సైదులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

దీపాదాస్ మున్షీని కలిసిన మువ్వా



సత్తుపల్లి: తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి బాధ్యతల స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమార్‌లను గురువారం మువ్వా విజయ్‌బాబు కలిసి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు.

ఆ జీఓను రద్దు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

మధిర: అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు నష్టం కలిగించే జీఓ నంబర్ పదిని రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం నరసింహారావు కోరారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో మధిర సీడీపీఓ శారదా శాంతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పడకంటి మురళి, రైతు సంఘం జిల్లా నాయకుడు రామనరసయ్య, అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం నాయకులు పద్మ, వరలక్ష్మి, పద్మావతి, అంజమ్మ, సునీత పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చరిత్రాత్మకం



సత్తుపల్లి: కొత్తూరు రైతువేదిక వద్ద ఎమ్మెల్యే రాగమయి దంపతులను సన్మానిస్తున్న మహిళా రైతులు



వైరా: సీఎం ప్రసంగాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, అధికారులు

సత్తుపల్లి/పెనుబల్లి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రూ.2 లక్షల రుణమాఫీని చేసేందుకు కార్యాచరణ రూపొందించుకొని రుణం తీర్చుకుంటున్నామని, రుణమాఫీ చరిత్రాత్మకమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. పెనుబల్లిలోని, సత్తుపల్లిలోని కొత్తూరు రైతువేదికలో గురువారం మట్టా దయానంద్ రైతులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం, పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను రుణమాఫీ పొందిన మహిళా రైతులు సన్మానించారు. ముందుగా సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో మాట్లాడుతున్న సన్నివేశాన్ని రైతులు తిలకించారు. రైతులతో కలిసి ఎమ్మెల్యే మట్టా రాగమయి ట్రాక్టర్ నడిపి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ వై.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ముత్తారెడ్డి, నర్సింహారావు, అప్పారావు, చెన్నారావు, శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, కమల్‌పాషా, సుజలరాణి, నరేందర్‌రెడ్డి, అప్పారావు, కుమారి, పద్మజ్యోతిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, సీతారామారావు, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు, చినస్వామి, దామోదర్, మాధవరావు, మాధవరురెడ్డి, విశ్వనాద్, సురపురెడ్డి బాపిరెడ్డి పాల్గొన్నారు.

రుణమాఫీతో రైతులు సంబరాలు..

వైరా/కొణిజర్ల/ఏన్కూరు/కారేపల్లి/తల్లాడ/వేంసూరు/కల్లూరురూరల్/బోనకల్/చింతకాని/ఎర్రుపాలెం/ముదిగొండ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీలో భాగంగా.. రూ.లక్ష మాఫీకి చర్యలు తీసుకోవడంపై రైతులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం వైరాలోని ఖానాపురం, తల్లాడ, వేంసూరు, ఏన్కూరు, చింతకాని, బోనకల్‌లోని ముష్టికుంట్లలో, కొణిజర్లలోని తనికెళ్ల, కల్లూరులోని కోర్లగూడెం, కారేపల్లిలోని రొట్టమాకురేవు, ముదిగొండలోని మాదాపురం రైతు వేదికల వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎమ్మెల్యేల ఫ్లెక్సీలకి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, అధికారులు నరసింహారావు, కరుణశ్రీ, శీలం వెంకటనర్సిరెడ్డి, మట్టూరి కృష్ణారావు, మచ్చా బుజ్జి, కొప్పురావూరి సుమంత్, రాంపూడి రోశయ్య, బోళ్ల గంగారావు, బీడీకే రత్నం, రామయ్య, రమేష్, అనీల్‌కుమార్, నాగయ్య, కొండపల్లి శేఖర్‌రెడ్డి, నల్లమోతు శేషగిరిరావు, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శీలం ప్రతాపరెడ్డి, అడ్డగోడ ఐలయ్య, హీరాలాల్, రమాదేవి, శ్రీనివాసరావు, తుపాకుల యలగొండస్వామి, విజయభాస్కర్‌రెడ్డి, పవన్‌కుమార్, ఎండి.తాజుద్దీన్, బాలాజీ, సరిత, ఎం.రూప, నర్సింహారావు, నర్సింహారావు, కొంగర వెంకటేశ్వర్లు, కె.ఉమామహేశ్వరరెడ్డి, రాధ, ఎంపీపీ అరెం వరలక్ష్మి, సీహెచ్ శేషగిరిరావు, బాలకృష్ణ, రవికుమార్, లహరి, నవ్య, హరిప్రసాద్, కరుణాకర్‌రెడ్డి, బిక్షం, ఆదినారాయణరెడ్డి, నరసింహారావు, రాము, శ్రీను, కృష్ణారెడ్డి, వీరారెడ్డి, రమేష్, మూకర ప్రసాద్, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోవింద్ శ్రీనివాసరావు, కటికి కిరణ్, ఎర్రి కృష్ణమూర్తి, బుద్దిసాగర్, పుచ్చాకాయల సోమిరెడ్డి, కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రావు, సత్యనారాయణరెడ్డి, ఎండీ పక్రుద్దీన్, గోపాలకృష్ణ, శ్రీనివాసరావు, వెంకటప్పరెడ్డి, స్వర్ణ నరేందర్, మేడ ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, లచ్చిరాం నాయక్, కోసూరి శ్రీను, పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, తిరుపతిరావు, రామ్మూర్తి, శ్రీను, టోనీవీరప్రతాప్, మజీద్‌పాషా, భీముడు, నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.



కొణిజర్ల: తనికెళ్లలో..



కారేపల్లి: రొట్టమాకురేవు రైతు వేదికలో..



తల్లాడ రైతు వేదికలో..



ఎర్రుపాలెం: మీనవోలులో రేవంత్, భట్టి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు



బోనకల్: ముష్టికుంట్ల రైతు వేదికలో..



వేంసూరులో..



చింతకాని రైతు వేదికలో..



ముదిగొండ: మాధాపురం రైతువేదికలో..

రుణమాఫీ లబ్ధిదారులు 15,760 మంది..

మధిర: మధిర నియోజకవర్గంలో ఐదు మండలాలకు సంబంధించి రుణమాఫీ లబ్ధిదారులు మొదటి విడతలో 15,760 మంది ఉన్నారు. బోనకల్ మండలంలో 6 క్లస్టర్లు ఉండగా, 18 రెవెన్యూ గ్రామాల పరిధిలో 3,844 మంది లబ్ధిదారులు ఉన్నారు. చింతకానిలో ఆరు క్లస్టర్లు ఉండగా 16 రెవెన్యూ గ్రామాలు, 3,254 మంది లబ్ధిదారులు ఉన్నారు. అదేవిధంగా మధిర మండలంలో 8 క్లస్టర్లు ఉండగా, 25 రెవెన్యూ గ్రామాలకు గాను 2,765 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారు. ముదిగొండలో 7 క్లస్టర్లు, 23 రెవెన్యూ గ్రామాలు, 3,084 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఎర్రుపాలెంలో 7 క్లస్టర్లు, 24 రెవెన్యూ గ్రామాలకు గాను 2,813 మంది లబ్ధిదారులు రుణమాఫీకి మొదటి విడతలో అర్హత సాధించారు. ఈ సందర్భంగా మధిర మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు.



ఖమ్మంపాడులో సంబురాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మత్తుకు యువత దూరంగా ఉండాలి

మధిర: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మధిర పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మధు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ కమిషనర్ సూచనల మేరకు గురువారం మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయదాసు, మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ షమీమ్, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ మధు

సీపీఎం నాయకుడి మృతికి నివాళులు

వైరారూరల్: మండలంలోని విప్పలమడక గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు ముత్తమాల పూలీపు(65) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు, తాజా మాజీ సర్పంచ్ తుమ్మల జాన్‌పాపయ్య, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, నాయకులు శరబంధి, వెంకటచారి, మురళి, సామేలు తదితరులు పాల్గొని మృతిడి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మృతి..

వేంసూరు: మండలంలోని కేజీ మల్లెల సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షుడు, సీపీఎం సీనియర్ నాయకుడు ఏలిగినేని నారాయణ అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందగా సీపీఎం నాయకులు అర్వపల్లి గోపాలరావు, ఎలిగినేని పుల్లారావు, రాంబాబు, నరసింహారావు సంతాపం తెలిపారు.

లాలయ్య మృతి బాధాకరం..

కారేపల్లి: వైద్యం వికటించి మృతి చెందిన రేపాకుల లాలయ్య మరణం బాధాకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. గురువారం మాణిక్యారం గ్రామంలో రేపాకుల లాలయ్య మృతదేహాన్ని సందర్శించి, మృతదేహంపై పార్టీజెండా కప్పి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు సోమయ్య, సత్యనారాయణ, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రమణ, మండల కార్యదర్శి నరేంద్ర, నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకుడు కృష్ణయ్య మృతి

చింతకాని: మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు చలమల కృష్ణయ్య(90) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. కృష్ణయ్య నేత్రాలను నేత్రనిధికి కుటుంబసభ్యులు దానం చేశారు. కృష్ణయ్య మృతదేహాన్ని సీపీఐ జాతీయ సమితి సభ్యుడే భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్‌రావు, మండల నాయకులు అబ్బూరి మహేష్, సింగారపు సత్యనారాయణ, తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

అంగన్‌వాడీ ఆయా మృతి

వేంసూరు: మండల పరిధిలోని కందుకూరు అంగన్‌వాడీ సెంటర్ 6లో ఆయాగా పనిచేస్తున్న కోటమర్తి చిట్టెమ్మ(70) గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది.

పుల్లయ్య బంజరులో ఘనంగా బోనాలు

కల్లూరురూరల్: మండలంలోని పుల్లయ్యబంజరులో గురువారం ఘనంగా బోనాలు పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అమ్మవారికి కూరగాయలతో శాకాంబరీ అలంకరణ చేసి బోనాలు సమర్పించి.. మొక్కులు చెల్లించాలి. కార్యక్రమంలో కిష్టంశెట్టి ఝాన్సీలక్ష్మి, మాడిశెట్టి పద్మావతి, కిష్టంశెట్టి సావిత్రి, బొబ్బిలి పద్మావతి, నర్సింహారావు, కృష్ణమాచారి పాల్గొన్నారు.


కిష్టారంలో కూలిన ఇల్లు

సత్తుపల్లి: ఎడతెరపి లేని వర్షంతో మండలంలోని కిష్టారం ఎస్సీ కాలనీలో ముదిగొండ రాములు ఇంటికి పగుళ్లు వచ్చి గోడలు కూలిపోయాయి. సమీపంలోని సింగరేణి గనుల్లో బాంబు పేలుళ్లతో గోడలకు పగుళ్లు రాగా, వర్షానికి నాని ఇల్లు పడిపోయింది. దీంతో ఎస్సీ, బీసీ కాలనీల్లో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే 175 ఇళ్లకు పగుళ్లు వచ్చి దెబ్బతిన్నందున సింగరేణి సంస్థ తీసుకొని ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, కూలిన ఇంటిని ఉడతనేని అప్పారావు, పానెం ఈశ్వర్, నాగేశ్వరరావు పరిశీలించారు.

నల్లకుంట చెరువుకు జలకళ

వైరారూరల్: గత కొన్ని రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని సోమవరం నల్లకుంట చెరువుకు జలకళ సంతరించుకుంది. పైప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చెరువులోకి చేరడంతో నీటిమట్టం 7 అడుగులు పూర్తిగా నిండి నల్లకుంట చెరువు అలుగుపోసుకుంది. ఈ చెరువు కింద సుమారు 250 నుంచి 300 వరకు ఆయకట్టు ఉంది. అలాగే మత్స్యసంపద కూడా ఉండడంతో ఆయకట్టు రైతులు, మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అధ్వానంగా అంగన్‌వాడీ కేంద్రం



తూతకలింగన్నపేట అంగన్‌వాడీ కేంద్రం

ఏన్కూరు: మండలంలోని తూతకలింగన్నపేట అంగన్‌వాడీ కేంద్రం అధ్వానంగా ఉంది. ఏడతెరిపీ లేకుండా కురుస్తున్న వర్షాలకు అంగన్‌కేంద్రం అంతా బురదమయంగా తయారైంది. బురదగుంతలతో ఉండడంతో చిన్నారులు కేంద్రానికి ఎలా వస్తారు అని అందరు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి గ్రావెల్ వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించండి



కొణిజర్ల: చిన్నారి తల్లితో మాట్లాడుతున్న ఐసీడీఎస్ ఏసీడీపీఓ ఉషారాణి



సత్తుపల్లిటౌన్: మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మహాలక్ష్మి



ముదిగొండ: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కల్లూరు/సత్తుపల్లిటౌన్/కొణిజర్ల/ముదిగొండ: చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తద్వారా పౌష్టికాహారంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందించవచ్చని సత్తుపల్లి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహాలక్ష్మి, ఐసీడీఎస్.. కల్లూరు ప్రాజెక్ట్ సీడీపీఓ మెహర్నిసాబేగం, ఖమ్మం రూరల్ ప్రాజెక్ట్ ఏసీడీపీఓ యం.ఉషారాణి, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు ఉమారాణి తెలిపారు. అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా గురువారం కొణిజర్లలో గృహ సందర్శన చేసి రెండున్నర ఏళ్లు ఉన్న చిన్నారుల తల్లి దండ్రులను కలిసి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న సౌకర్యాలు గురించి పూర్వ ప్రాథమిక విద్య గురించి వివరించారు. అదే విధంగా కల్లూరు అంబేడ్కర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో కల్లూరు 10, 12 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గురువారం కల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో, సత్తుపల్లి పట్టణంలో అమ్మ మాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గీతాబాయి, హెచ్‌ఎం రామానుజాచార్యులు, అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, పుష్పావతి, పద్మావతి, విజయకుమారి, వినోద, సావిత్ర, రాజకుమారి, వాణిశ్రీ, శ్రీలక్ష్మి, పద్మావతి, హేమలత, సుఫియా, ఆయాలు రేణుక, మౌనిక, ఉమారాణి, శంకుతల, కమల, బేగం, రాధ, స్వాతి, అంగన్‌వాడీ ఆయాలు పాల్గొన్నారు.

మత్స్యకారుల సొసైటీలో వివాదం



ఖమ్మంలో అధికారికి వినతిపత్రం అందిస్తున్న సభ్యులు

కల్లూరు: మండలంలోని పడమట లోకవరం మత్స్యకారుల సొసైటీలో వివాదం రాజుకుంది. గ్రామంలోని పెద్ద చెరువు ద్వారా 167 ఎకరాల భూమి సాగవుతోంది. అలాగే, గ్రామంలోని 150 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ సభ్యులు కలిసి గతంలో మత్స్యకార సొసైటీ ఏర్పాటు చేసుకున్నారు. అయితే, సొసైటీలో ప్రభుత్వ ఉద్యోగులు, రేషన్ డీలర్లు ఉన్నారంటూ కొందరు ఆరోపిస్తున్నారు. వీరంతా కలిసి 33 మంది సభ్యులను తొలగించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యాన వివాదం పెరగడంతో 33మందిలో పలువురు ఖమ్మంలో మత్స్యశాఖ అధికారులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సభ్యుడైన పుల్లారెడ్డి కోటయ్య మాట్లాడుతూ 2017 నుంచి సభ్యుడిగా ఉన్న తాను రూ.25 వేలు సభ్యత్వ రుసుము సైతం చెల్లించానని తెలిపారు. సంఘం లావాదేవీలు అడగడంతో తొలగింపునకు యత్నిస్తున్నారని.. చెరువును దళారులకు అప్పగించే కుట్ర పన్నారని ఆరోపించారు. ఈవిషయమై మత్స్యశాఖ అధికారికి వినతిపత్రం అందజేయడంతో సభ్యులను తొలగించే అర్హత ఎవరికీ లేదని తేల్చిచెప్పారని పేర్కొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏ లోకి మార్చాలి



సింగరేణి తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

కారేపల్లి: ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్‌ల మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రావుల హనుమంతరావు అన్నారు. గురువారం కారేపల్లిలోని శ్రీపెద్దమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ముదిరాజ్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ముదిరాజ్‌ల జీవన భృతి అయిన చెరువులు, కుంటలపై హక్కులు కల్పించి, మత్స్యశాఖ ద్వారా సబ్సిడీపై పరికరాలు అందజేయాలని కోరారు. అనంతరం ముదిరాజ్‌లు ప్రదర్శనగా తహసీల్ వరకు ర్యాలీ నిర్వహించి.. తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ మామిడి వెంకటేశ్వర్లు, తెలంగాణ ముదిరాజుల మహాసభ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ప్రతనపు రామనాథం, నార్ల మల్సూర్, ప్రధాన కార్యదర్శి గాదె రాంబాబు, జిల్లా కార్యదర్శి నార్ల శేషయ్య, మండల ముదిరాజ్‌ల సంఘం అధ్యక్షులు నారాయణ, సాంబయ్య, టౌన్ అధ్యక్షులు రాంబాబు, సంపత్, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ నివేదిక ప్రకటించాలి



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

కల్లూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ నివేదిక తెప్పించుకొని మెరుగైన ఫిట్మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలని, ఉద్యోగులకు బకాయి ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ క్యాంపైన్ నమోదు చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 13 నెలలు ఆలస్యమైనందున వెంటనే పీఆర్సీ ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని, 317 జీఓ వల్ల స్థానికత దెబ్బతిని వేరువేరు జిల్లాలకు కేటాయించబడిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాయల నాగేశ్వరరావు, కొడిశాలన విజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి శ్రీకాకుళం సతీష్, సుధీర్‌కుమార్, శ్రీనివాసరావు, రాంబాబు, మహాలక్ష్మి, రమాదేవి, సరస్వతి, సుజాత, సోమ్లా నాయక్, కె.రాధాకృష్ణ, వెంకటేశ్వరరావు, చక్రవర్తి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత



లింగగూడెం పీఎస్‌లో బ్యాగులు, నోట్‌బుక్స్ అందజేస్తున్న నందకుమార్

కొణిజర్ల: ఆశాజ్యోతి పౌండేషన్ (యూఎస్‌ఏ) వారి సహకారంతో మండలంలోని తనికెళ్ల హరిజన వాడ ప్రాథమిక పాఠశాల, ఎంపీపీఎస్ బస్వాపురం, ఎంపీపీఎస్ లింగగూడెం, ఎంపీపీఎస్ చిన్నమునగాల పాఠశాల బాల బాలికలకు స్కూల్‌బ్యాగ్స్, నోట్ పుస్తకాలు వితరణ చేశారు. వీటిని గురువారం సంస్థ భారత దేశ డైరెక్టర్ ఘంటా నందకుమార్, తనికెళ్ల కాంప్లెక్స్ హెచ్‌ఎం కె.అబ్రహం అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు రామ్మోహన్‌రావు, కనకవల్లి, శ్రీలత, రమేష్, పౌండేషన్ సభ్యులు వంశీ, దస్తగిరి పాల్గొన్నారు.

మోటమర్రి ఉన్నత పాఠశాలలో..



విద్యార్థులకు బ్యాగులు అందిస్తున్న దృశ్యం

బోనకల్: మండలంలోని మోటమర్రి ఉన్నత పాఠశాలలో ఎస్‌ఆర్‌ఐ ఆశాజ్యోతి ఫౌండేషన్ బోజెడ్ల అప్పారావు 75 మంది విద్యార్థులకు బ్యాగులు, నోట్‌పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ నోడల్ అఫీసర్ పుల్లయ్య, ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లోయల్ కుమార్, ఆశాజ్యోతి ఫౌండేషన్ చైర్మన్ గంటానందకుమార్, వాసిరెడ్డి రామ్మోహన్‌రావు, నాగేశ్వరావు పాల్గొన్నారు.

'ఆశాజ్యోతి' సేవలు అభినందనీయం



బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న వంశీ

మధిరరూరల్: ఆశాజ్యోతి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మండల కాంగ్రెస్ నాయకుడు నిడమనూరి వంశీ అన్నారు. మండలంలోని చిలుకూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలను ఫౌండేషన్ డైరెక్టర్ గంటా నందకుమార్ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వంశీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వాసిరెడ్డి రామ్మోహన్ రావు, ఉపాధ్యాయులు సుధాకర్, కళావతి, భూలక్ష్మి, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు పల్లెకంటి సువర్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.